గుంటూరు వార్త

# పాత నేరస్తుడు అరెస్టు

**గుంటూరు క్రైమ్, మార్చి22,ప్రభాతవార్త:** రాత్రి వేళ ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.6.5 లక్షల విలువైన బంగారు వెండి ఆభరణాలు రికవరీ చేసినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు.పోలీసులు కథనం ప్రకారం నిందితుడు చిన్నతనం నుండి నేరాలకు అలవాటు పడి, వ్యసనాలకు లోనై తన వ్యక్తిగత అవసరాల కోసం దొంగతనాలకు పాల్పడుతూ వచ్చాడు.గతంలో గుంటూరు అర్బన్ రూరల్, ప్రకాశం, ఏలూరు, కృష్ణా, కర్నూలు జిల్లాలు,హైదరాబాద్ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో దొంగతనాలు చేసి సుమారు 5 సార్లు జైలుశిక్ష అనుభవించినట్లు విచారణలో తేలింది.గత సంవత్సరం డిసెంబరు నెలలో జైలు నుండి విడుదలైన తరువాత మళ్లీ దొంగతనాలకు పాల్పడాలని నిర్ణయించి గుంటూరు వచ్చి అంకిరెడ్డిపాలెం గ్రామంలో ఒక ఇంటిలో రాత్రి సమయంలో చొరబడి బంగారు వస్తువులు దొంగిలించాడు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడు కృష్ణా జిల్లా గన్నవరం మండలం, గన్నవరం గ్రామానికి చెందిన కత్తి రవి కుమార్ గా పోలీసులు గుర్తించారు.దర్యాప్తులో భాగంగా శనివారం సాయంత్రం గుంటూరు రూరల్ పరిధిలోని పలకలూరు రోడ్డులో విజ్ఞాన్ కాలేజ్ సమీపంలో ముద్దాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని చోరీ సొత్తును ముద్దాయి వద్ద నుండి బంగారు చెవి పోగులు3 జతలు,బంగారపు పెద్ద ఉంగరాలు4,బంగారపు చిన్న ఉంగరాలు4,బంగారు నల్లపూసల దండ 1,చిన్న నల్లపూసల దండ1,బంగారపు చిన్న బ్రేస్లెట్1,బంగారపు లాకెట్1,మొత్తం విలువ: సుమారు ..5,00,000/నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని చోరీ సొత్తు బంగారపు లాకెట్లు 2,బంగారపు రూపు1,వెండి కుంకుమ భరణీలు2,వెండి చైన్1,వెండి బ్రేస్లెట్1,వెండి పట్టీలు3 జతలు

మొత్తం విలువ: సుమారు ..1,50,000/ మొత్తం చోరీ సొత్తు 6.5 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారుగుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లాలో దొంగతనాలు, గంజాయి,ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ కోసం పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కేసును విజయవంతంగా ఛేధించిన నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ కె.వంశీధర్,ఎస్.ఐ పి మహేష్ కుమార్, హెచ్.సి1872కె సుబ్బారావు, పీసీ3679 కె. భిక్ష నాయక్, పీసీ5360 ఎస్.కె. మస్తాన్ వలి, ఐటి కోర్ రాము మొదలగు వారిని గుంటూరు జిల్లా ఎస్పీ,డిఎస్పీ సీసీఎస్ (/) సౌత్ డివిజన్ అభినందించి రివార్డులు ప్రదానం చేశారు..

# నిందితుని అరెస్టు

**గుంటూరు క్రైమ్, మార్చి22,ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల్లో మహిళలకు అసభ్యకరమైన సందేశాలను పంపిస్తున్న నిందితుడిని నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పోలీసులు కథనం ప్రకారం నిందితుడు గతంలో ఒక పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ చెడు అలవాట్లకు లోనై, ఆడవారిని లక్ష్యంగా చేసుకొని, వారిని బెదిరించి డబ్బులు గుంజేందుకు పన్నాగాలు పన్నాడు. ఈ క్రమంలో తన మొబైల్ ఫోన్‌లో"రియల్ నెంబర్స్" అనే అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని, ఆ నెంబర్లను "ట్రూ కాలర్" ద్వారా చెక్ చేసి, ఆడవారి పేర్లతో ఉన్న ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా సందేశాలు పంపడం, వీడియో కాల్స్ చేయడం, అసభ్యకర ఫోటోలు,వీడియోలు పంపడం వంటి చర్యలకు పాల్పడుతున్నాడు.ఇదే విధంగా పలకలూరు రోడ్ ప్రాంతానికి చెందిన ఒక మహిళకు అసభ్య పదజాలంతో సందేశాలు పంపి, అసభ్యకర ఫోటోలు పంపడంతో, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.పల్నాడు జిల్లామాచవరం మండలం, మాచవరం గ్రామానికి చెందిన రామనాథం గా పోలీసులు గుర్తించారు.

నిండుతుడుని శనివారం రాత్రి గుంటూరు రూరల్ పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ కాలేజ్ సమీపంలో నిందితుడిని పట్టుకొని, అతని వద్ద నుండి వివో,ఆపిల్ కంపెనీలకు చెందిన రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా దొంగతనాలు,చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయబడినది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా మాధ్యమాలను దుర్వినియోగం చేయరాదని ప్రజలకు సూచించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన నల్లపాడు పోలీస్ స్టేషన్ సిఐ కె. వంశీధర్, ఎస్సై పి. మహేష్ కుమార్, వారి సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ,డీఎస్పీ అభినందించి,రివార్డులు అందజేశారు..

## ఉగాది పురస్కారాలకు ఎంపికైన హెచ్‌పి నాగరాజు

**అమరావతి,మార్చి22,ప్రభాతవార్త :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 2025 విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలను ప్రకటిం చింది. అమరావతికి చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ఉత్త మ సేవా పథకానికి ఎంపికయ్యారు. ఎస్పీ చేతుల మీదుగా పురస్కారం అందుకొనున్నారని వారు తెలిపారు. నాగరాజుకి పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.



# సిలిండర్ల వాడకంలో అడ్డదారులు తొక్కితే జైలుకే

### -పల్నాడుజిల్లా సరఫరా అధికారి (డీఎస్ఓ) ప్రసాద్ హెచ్చరిక

**నరసరావుపేట టౌన్,మార్చి 22 ప్రభాతవార్త :** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వాడకంలో వ్యాపారులు అడ్డదారులు తొక్కితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా సరఫరా అధికారి (డీఎస్ఓ) ప్రసాద్ హెచ్చరించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్లకు బదులు గృహ అవసరాల (డొమెస్టిక్) సిలిండర్లు వాడటం నేరమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశామని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డీఎస్ఓ ప్రసాద్ స్పష్టం చేశారు.

# ఎక్సైజ్ ఎస్ఐ నాగలక్ష్మికి సత్కారం

**సత్తెనపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** స్థానిక మదర్‌థెరిస్సా ఆధారణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇక్కడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎక్సైజ్ ఎస్ఐ కె.నాగలక్ష్మిని సత్కరించారు. మహిళా దినోత్సవం, ఉగాది పురస్కారం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సిఐ పి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు చిలక జాన్సన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముప్పాళ్ల ఎస్ఐ పి.అనిల్‌కుమార్, ఎక్సైజ్ సిఐలను సంస్థ తరపున సత్కరించారు. సిహెచ్ రమణయ్య, సతీష్ సత్కరించారు. ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు కార్పొరేషన్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### -జిఎంసి ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుంది

### -నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 22, (ప్రభాత వార్త :** గుంటూరు నగరంలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ తెలిపారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని ఆయన వివరించారు. కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతులతో కలిసి ప్రజలనుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిందని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా నగరంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న




సమస్యల పరిష్కరించేందుకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ పీజీఆర్ఎస్ లో కార్పొరేషన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కార నిమిత్తం అర్జీలు సమర్పించాలని కమిషనర్ సూచించారు. ఈ అవకాశాన్ని గుంటూరు నగర ప్రజలతో పాటు కార్పొరేషన్ లో పనిచేసే ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కోరారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 22 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయంలో ఆర్యవైశ్యుల యువజన, మహిళా సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ మండపంలో జాతిపిత గాంధీజీ, అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య పట్టణాధ్యక్షులుగా గరిణె శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులుగా కొత్తూరి చందు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా సొలస కల్యాణిలతో పాటు కార్యవర్గ సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. వాసవీ అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వ అధికార దినోత్సవంగా ప్రకటించడం పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించారని వివరించారు.

**వెండి కిరీటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు**

రియల్ ఎస్టేట్ వెంచర్లు, నూతన అపార్ట్‌మెంట్ ప్రారంభోత్సవాలు, షాపింగ్ కాంప్లెక్సులు, నూతన వ్యాపారాల ప్రారంభోత్సవాల సమయంలో యాజమాన్యం అందించే వెండి కిరీటాలు, బంగారపు ఉంగరాలు తనకొద్దని, అలాంటి వాటికి నేను వ్యతిరేకమని ఎమ్మెల్యే



జూలకంటి తేల్చి చెప్పారు. పిన్నెల్లి సోదరుల వలె టాక్స్‌లు, పీడించి మరీ బహుమతులను తాను డిమాండ్ చేయనన్నారు. అలాంటి సాంప్రదాయానికి తాను విరుద్ధమన్నారు. బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాజీవనం వ్యాపారాలు సాగేలా పాలన సాగిస్తానని ఆనాడు ఇచ్చిన హామీకి ఎప్పుడూ కట్టుబడే ఉన్నానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం జేటాక్స్ వంటి వసూళ్లు ఉండబోవని, అలాంటివి ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోనని కుండబద్దలు కొట్టారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. రూ.1200 కోట్లతో జల్‌జీవన్ మిషన్, రూ.130 కోట్లతో అమృత్ స్కీం, రూ.3,240 కోట్లతో వరికపూడిసెల నిర్మాణాలు జరుగుతాయని, అవి పూర్తయిన నాడు నియోజకవర్గ రూపురేఖల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సిపిఐ పోరాటం

### -ఎన్నికల హామీని నెరవేర్చాలి - 24న జరిగే ఆందోళనకు తరలిరావాలి

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నివేశన స్థలాలు అందజేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీ నివేశన స్థలాలు



అందజేయాలని నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమం సందర్భంగా ఆదివారం పట్టణంలోని 26వ వార్డు వడ్డెర కాలనీలో పేదల నుంచి నివేశన స్థలాల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ఇచ్చిందని గుర్తు చేశారు. పట్టణంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సాధన కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని బాబురావు చెప్పారు. గత 2024 ఎన్నికల సమయంలో ఇళ్ళు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, నగరాల్లో 2 సెంట్ల నివాస స్థం ఇస్తామని, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి కూటమి నేతలు అధికారంలోకి వచ్చారని తెలిపారు. అధికారం చేపట్టి దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నా సెంటు భూమి పంచకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తూ, వేలాది ఎకరాలు అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ పేదలను విస్మరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సొంతంటి కలను సాకారం చేసుకునేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పేదలకు న్యాయం చేసే వరకు పోరాడతామని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సీపీఐ పోరాడుతునే ఉంటుందని స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన పేదలు నివాసం ఉండేందుకు నేటికి ఇళ్ల స్థలాలకు పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగటం విచారకరం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ప్రజల ఆర్థికాభివృద్ధికి జీవన స్థితిగతులు మార్చేందుకు చర్యలు తీసుకోవటంలో నానాటికి విఫలమవుతుందన్నారు. ఒకే ఇంటిలో నాలుగు ఐదు కుటుంబాలు కలిసి జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వాలు ఆలోచన చేయటంలేదన్నారు. ఈ నెల 24వ తేదీ జరిగే ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని,సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల,ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కె. మల్లికార్జున్, బొంతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

**రొంపిచర్ల, మార్చి 22 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ అన్నారు. ఆదివారం రొంపిచర్ల మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు కళ్ళాల్లో ఆరబోసిన మిర్చిపంటను పరిశీలించారు. పంట సాగులో రైతులు, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటల సాగులో ఎరువులు, పురుగు మందులు ధరలు విపరీతంగా పెరిగిపోయాని, వ్యవసాయ ఖర్చులు పెరిగి పోయాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన, కూలీ రేట్లు గిట్టుబాటు కావడం లేదని పేర్కొన్నారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం వలన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## కావూరు శివాలయంలో ఎంపి కృష్ణదేవరాయలు ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలం కావూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన శివాలయాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సందర్శించారు. తదనంతరం గ్రామంలో త్వరలో ప్రారంభించనున్న సాయిబాబా దేవాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో నాయుడు రమేష్ , గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు,



# మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి బీమా పత్రం అందించిన మంత్రి నాదెండ్ల

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి22, (ప్రభాతవార్త):** తెనాలి పట్టణం లోని పినపాడు ప్రాంతానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కొంద్రు సాయి కుమార్ ప్రమాదవశాత్తు మరణించిన నేపథ్యంలో,ఆదివారం ఆయన నివాసానికి చేరుకున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ తరఫున రూ.5,00,000/ ప్రమాద బీమా పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.సాయి కుమార్ పార్టీకి అందించిన సేవలను గుర్తుచేసుకున్న మనోహర్,ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మృతిచెందిన జనసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా



ఉంటుందని కుటుంబ పెద్దను కోల్పోయిన వారి ఆవేదన అర్థం చేసుకుని ఎల్లప్పుడూ వారికి అండదండలుగా నిలుస్తామని దీనిని గుర్తించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల కుటుంబాలకు తన వంతు సాయంగా ఐదులక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.మంత్రి వెంట స్థానిక జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసేలా సీఎం చంద్రబాబు నిర్ణయాలు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మార్చి22,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సుభిక్ష పాలన సాగుతోందని, అన్ని రంగాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్



నసీర్ అన్నారు. యువత కలలను సాకారం చేసేలా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై ఆదివారం ఒక ప్రకటనలో ఆయన హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లో ప్రధానంగా విద్య, పోలీసు శాఖలకు ఎక్కువ పోస్టులు కేటాయించారని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్ద పీట వేయడమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందని చెప్పారు. విద్యా రంగం బలోపేతం చేయడం ద్వారా అన్ని యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్ 1, గ్రూప్2 పోస్టులు కేటాయించడం గమనించదగిన విషయమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షల తేదీలు, నిర్వహణ వంటి అంశాలను వెల్లడించారని, దీంతో నిరుద్యోగులకు ఎలాంటి కన్ఫ్యూజన్ లేదని తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ నిరుద్యోగ యువతను దగా చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రానికి పరిశ్రమలను రాకుండా తరిమికొట్టారని, దీంతో 34 లక్షల మంది యువత జీవితాలను నాశనం చేశారని విమర్శించారు. జగన్ పాలన అంతా అవినీతి, అరాచకాలతో సాగిందని, చంద్రబాబు నాయుడు పాలన వికాసం వైపు పయనిస్తోందని ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు.

# డీఎస్పీగా పదోన్నతి పొందిన అలహరి శ్రీనివాస్‌కు ఘన సత్కారం

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 22 ( ప్రభాతవార్త) :** గుంటూరు స్పెషల్ బ్రాంచ్ లో సి ఐ గా విధులు నిర్వహిస్తూ డీఎస్పీగా పదోన్నతి పొందిన అలహరి



శ్రీనివాస్ ను ఆదివారం గార్డెన్స్ లోని మున్సిపల్ ఎన్టీఆర్ స్టేడియంలో లాఫింగ్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు లాల్ వజీర్ మాట్లాడుతూ అలహరి శ్రీనివాస్ గుంటూరు లో సీఐగా సేవలందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. గుంటూరు ఎస్బిఐ లోనే సీఐ విధులు నిర్వహిస్తున్న ఆయన డిఎస్పీగా పదోన్నతి పొందటం అభినందనీయమన్నారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన అలహరి శ్రీనివాస్ అంకితభావంతో ప్రజలకు మరింత చేరువై వారికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నరసింహారావు, గొట్టిపాటి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లంకా మాధవి, లక్కిం శెట్టి రత్న, నూనె రామకృష్ణ, సంధ్య, కృష్ణవేణి, పెద్ది శివరాం ప్రసాద్, దండమూడి వెంకట్రావు, ఖాదర్ ఏపీ ఎన్జీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్ చప్పిడి అనిల్ కుమార్ తదితరులు డి.ఎస్.పి అలహరి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఊబకాయం సమస్యకు తక్కువ ఖర్చులో మెరుగైన వైద్యం

**గుంటూరు మెడికల్, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రస్తుత కాలంలో ఎక్కువ శాతం ప్రజలు ఊబకాయం సమస్యతో బాధపడు తున్నారని,




అతి తక్కువ ఖర్చుతో ఊబకాయం తగ్గించే వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ తెలిపారు. గుంటూరుఎండోలైఫ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బండ్లమూడి గార్డెన్స్లో ఒబెసిటీ అప్డేట్స్ పైసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీకాంత్,ఆస్పత్రి సిఈఓ పి.చలపతి మాట్లాడారు. ఊబకాయం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పూనుకున్నామని డాక్టర్ శ్రీకాంత్ కొంగర తెలిపారు.పెరుగుతున్న

**డాక్టర్ శ్రీకాంత్ కొంగర**

టెక్నాలజీతో శారీరక శ్రమ తగ్గిందన్నారు. మనం తీసుకునే ఆహారం వల్ల కూడా ఊబకాయానికి దారి తీస్తోందన్నారు. ప్రస్తుతం సమాజంలో ఒబెసిటీ ఒక పెనుసవాల్గా మారిందన్నారు. దీనిని నివారించేందుకు తమ హాస్పటల్లో ప్రత్యేక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. తక్కువ కర్చుతోనే సులభంగా ఊబకాయాన్ని తగ్గించుకోవచ్చున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తమను ఆదరించి వైద్య సేవలు పొందుతున్న వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలిపారు. తమ సంస్థ తరఫున ప్రజలకు అందించే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనికోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగాఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మదా, డాక్టర్ నీరజ, డాక్టర్ స్వప్నిక, డాక్టర్ ఋషి కృష్ణ, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు ప్రీ పీహెచ్‌డి నోటిఫికేషన్ విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి22, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో ఎంఫిల్ పార్ట్-1, ప్రీ-పీహెచ్‌డి పరీక్షల షెడ్యూల్‌ను రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ విడుదల చేశారు. అర్హులైన పరిశోధకులుజూన్ 10వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. ఇంజనీరింగ్ కోర్సులకు రెగ్యులర్ పరిశోధకులు రూ.4200, సప్లమెంటరీ పరిశోధకులు ఒక్కో పేపర్‌కు రూ.1200, సైన్స్, ఆర్ట్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫార్మశీ కోర్సుల రెగ్యులర్ పరిశోధకులు రూ.2100, సప్లమెంటరీ పరిశోధకులు ఒక్కో పేపర్‌కు రూ.800 చెల్లించాలి. ఎన్ఆర్ఐ/ ఫారెన్ కేటగిరి పరిశోధకులు ఇంజనీరింగ్ కోర్సులకు రెగ్యులర్ పరిశోధకులు రూ.7500, సప్లమెంటరీ పరిశోధకులు ఒక్కో పేపర్‌కు రూ.2000, సైన్స్, ఆర్ట్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫార్మశీ కోర్సుల రెగ్యులర్ పరిశోధకులు రూ.6000, సప్లమెంటరీ పరిశోధకులు ఒక్కో పేపర్‌కు రూ.1500లు చెల్లించాలి. ఆలస్యంగా (జూన్ 20) అయితే పరిక్ష ఫీజుకు అధనంగా రూ.2500 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పేపర్-1 పరీక్ష జూలై 6న, పేపర్-2 7న, పేపర్-3 8న జరుగుతాయని, సెమినార్ పేపర్ జూలై 8 నుంచి 15వ తేదీలోగా నిర్వహించాల్సి ఉంటుంది. పరీక్షలకు (జూలై 5వ తేదీకి) 9 నెలల ముందు ప్రవేశాలు పొందిన వారు పార్ట్ 1 రాసేందుకు అర్హులుగా పరిణిస్తారు. అభ్యర్థులు దరకాస్తుకు జాయినింగ్ రిపోర్ట్, డిడి సెల్ పీజు ఒరిజినల్ రిసీప్ట్, నో డ్యూస్ సర్టిఫికెట్ ( సంబంధిత ప్రిన్సిపాల్ కార్యాలయం నుంచి), 10వ తరగతి, లోయర్ డిగ్రీ సర్టిఫికెట్‌లు జత చేయాల్సి ఉంటుంది.



## హాస్టళ్ల ప్రధాన సమస్యల పై ప్రభుత్వం దృష్టి సారించాలి : కేసన శంకరరావు

**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు ఆసుపత్రుల పాలు కావడం బాలికలపై అత్యాచారాలంటూ అప్పుడప్పుడు ఒకరిద్దరు ఆయా కారణాలతో మృతి చెందడం వంటి పలు రకాల అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ హాస్టళ్ల ప్రధాన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ముందుగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఉన్న 1,110 హాస్టళ్ల లో 660 మాత్రమే ప్రభుత్వ భవనాలలో ఉన్నాయని, మిగతా 450 వసతి గృహాలు ప్రైవేటు భవనాలలో అరకొర వసతులతో నిర్వహించబడుతున్నాయని అన్నారు. వెంటనే అన్ని వసతులతో ప్రభుత్వ భవనాలు నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న సుమారు 400 వసతి గృహ సంక్షేమాధికారి( హెచ్ డబ్ల్యు ఓ గ్రేడ్2) పోస్టులు భర్తీ చేయాలన్నారు. రెండు మూడేళ్లలో 100 మందికి పైగా సంక్షేమ అధికారులు రిటైర్ కాబోతున్నారన్నారు. హెచ్ డబ్ల్యు ఓ ల నియామకం జరగని ఈ హాస్టళ్లు రెండు మూడింటికి కలిపి, ఉన్న వారిని ఇంచార్జిలుగా నియమించడం వల్లనే పలు రకాల అనర్థాలు జరగడానికి కారణమవుతున్నదన్నారు. కావున తప్పనిసరిగా ప్రతి ఒక్క హాస్టల్ కు సరిపడా నలుగురు సిబ్బందిని ఎప్పటికప్పుడు నియామకం జరపాలన్నారు. వంట మనిషికమాటివాచ్ మ్యాన్ క్లాస్4 ఉద్యోగాలను ఇటీవలే ప్రభుత్వం 260 భర్తీ చేసినప్పటికీ, ఇంకా ఖాళీగా ఉన్న 200 పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రస్తుత పెరిగిన మార్కెట్ రేట్లకు అనుగుణంగా వసతి గృహాలలో విద్యార్థులకు అందించే డైట్ చార్జీలను ఆ మేరకు సవరించి, నిత్యావసరాలను ప్రభుత్వం వారే వసతి గృహములకు సరఫరా చేయించి,పేదబడుగు విద్యార్థు లకు పౌష్టికాహారాన్ని అందించేలా ఆదుకోవాలని శంకరరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్‌గా గాజుల శ్రీనివాసరావు నియామకం

**మంగళగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** మంగళగిరి రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు (2024 2025) గాజుల శ్రీనివాసరావు అసిస్టెంట్ గవర్నర్ గా నియామకం పొందారు. నేపాల్ రాజధాని ఖాట్మండు లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో గాజుల శ్రీనివాసరావుకు పిన్ ప్రజెంటేషన్ ఘనంగా జరిగింది. మంగళగిరి రోటరీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు తదితర రొటేరియన్ల ప్రోత్సాహంతో గాజుల శ్రీనివాసరావు రోటరీ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వీరు రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా తమ పదవీకాలంలో స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమాలు నిర్వర్తించారు.వృత్తిరీత్యా స్వర్ణకార రంగంలో ఉన్న గాజుల శ్రీనివాసరావు స్వర్ణకారుల అభ్యున్నతి, సంక్షేమం కాంక్షిస్తూ ఎల్ ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గానూ సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వర్ణకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎల్ ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ కి గుంటి నాగరాజు అధ్యక్షుడి గాను, గాజుల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గాను చురుగ్గా సొసైటీ కార్యకలాపాలు సాగిస్తున్నారు .మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా అందించిన స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా గాజుల శ్రీనివాసరావుకు ఆంధ్ర రీజియన్ లో బెస్ట్ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా అవార్డు అందుకోవటం... వీరి లోని సమర్థ నాయకత్వానికి, సేవా గుణానికి నిదర్శనంగా చెప్పవచ్చు. తాజాగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 లో అసిస్టెంట్ గవర్నర్ (20262027)గా నియామకం పొందిన గాజుల శ్రీనివాసరావు పరిధిలో మంగళగిరి రోటరీ క్లబ్ తోపాటు గుంటూరు సెంటీనియల్, పొన్నూరు, బాపట్ల రోటరీ క్లబ్ లు ఉంటాయి. ఇప్పటివరకు మంగళగిరి రోటరీ క్లబ్ కే



పరిమితమైన గాజుల శ్రీనివాసరావు సేవలు అసిస్టెంట్ గవర్నర్ గా మరింత విస్తృతం కానున్నాయి. అసిస్టెంట్ గవర్నర్‌గా గాజుల శ్రీనివాసరావు నియామకంపై మంగళగిరి రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రగడ రాజశేఖర్, కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కె.వి.ఎస్. ప్రకాశరావు, పూర్వ కార్యదర్శి అందే మురళీమోహనరావు, పలువురు రొటేరియన్లు హర్షం వ్యక్తం చేశారు. తమ ఆత్మీయుడు, సన్నిహితుడు గాజుల శ్రీనివాసరావు సేవా రంగంలో మరింతగా రాణించాలని... వీరి సేవలు విస్తృతం కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని అర్బన్ ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. శనివారం చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్‌లో రమేష్



ఆదేశాల మేరకు ఎస్ఐ హాజరత్తయ్య తో కలిసి ఆయన తనిఖీలు చేపట్టారు. వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురును గుర్తించి రోడ్డు ప్రమాదాల తీవ్రతపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని,ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారుజ

## శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రముఖ ప్రసిద్ధ క్షేత్రం కోటప్పకొండ దేవస్థానం



వద్ద ఉన్న శాలివాహన కుమ్మర్ల అన్నదాన సత్రం నందు శాలివాహన జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న చిలకలూరిపేట శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షుడు స్టీల్ అంజి, గొట్టం మస్తానావు ,రాజవరపు నాగమల్లికార్జునరావు, అద్దంకి వరప్రసాదరావు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ శాలివాహన శాలివాహన కుమ్మర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ ప్రెసిడెంట్ స్టీల్ అంజి సమక్షంలో శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు జరిగాయి.

## మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన జిలాని

**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలోని ములకలూరు గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ నాయకులు దేగల కోటి, అశోక్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ పేరుతో మంచినీటి చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంచార్జ్ సయ్యద్ జిలాని చలివేంద్రాన్ని ప్రారంభించారు. బాటసారులకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రజలకు సేవ చేసేందుకు జనసైనికులు ఎప్పుడూ ముందుంటారని జిలాని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలియజేశారు. వేసవికాలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులను అభినందించారు. ముందుగా సయ్యద్ జిలాని, నిదానంపాటి శ్రీ లక్ష్మి మ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేగల బాల, మోదుగుల కృష్ణ, కేశవ, ముస్తఫా మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఏ.ఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** మండలంలోనిపెట్లూరివారిపాలెం గ్రామం నందు గల ఏఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల నందు ఆదివారం 2013 సంవత్సరపు బి ఫర్మసీ విద్యార్థుల యొక్క ఆత్మీయ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పల్నాడు విద్యారంగ చరిత్రలో చెరగని ముద్ర గడించడంలో కళాశాల పూర్వ విద్యార్థుల కృషి ఎనలేనిది అన్నారు. అదే విధంగా దేశంలోని అనేక



బహుళ జాతీయ, ఇతర దేశాలలో అనేక రంగాలలో ఏ ఎం రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు వివిధ స్థాయిల్లో రాణిస్తున్నారని వారి యొక్క సేవలు కళాశాల అభివృద్ధికి ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల యొక్క అనుభవం జ్ఞానం, సూచనలను ఎల్లప్పుడూ విద్యాసంస్థల ప్రస్తుత విద్యార్థుల యొక్క అభ్యున్నత కోసం ఎల్లవేళలా స్వాగతిస్తామని తెలియజేశారు. ఇటువంటి ఆత్మీయ కలయికలను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు మాట్లాడుతూ ఫార్మసీ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఈ ఫార్మసీ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. తద్వారా కళాశాల నుండి ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా ఏ ఎమ్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలతో స్థిరపడుతున్నారని దానికి నిదర్శనం ఇటువంటి ఆత్మీయ కలయికని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ పావని, ఆలమ్ని ఇంచార్జ్ గీతారాణి విభాగాధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సందడితో కళాశాల ప్రాంగణమంతా కోలాహలంగా మారింది.

## నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం

**సత్తెనపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌తో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని సోమవారం ప్రజా వేదిక వద్ద ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించనున్నారు. కావున ఈ సదావకాశాన్ని నాయకులు అందరూ ప్రజలకు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామని షేక్ మస్తాన్ వలి, పట్టణ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ, నూర్ భాషా జానీ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు.

## 27న శివదత్తసాయి మందిరంలో గంధోత్సవం

**ఎ కొండూరు, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో వేంచేసియున్న శివదత్త సాయి మందిరంలో గంధోత్సవం 27న శుక్రవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఎన్నారై గుంటక సుదర్శన్ రెడ్డి (అమ్ములురెడ్డి) తెలిపారు. శుక్రవారం గంధోత్సవాన్ని గ్రామంలో ఘనంగా ఊరేగించి అనంతరం శివ దత్తసాయి మందిరంలో బాబా వారి విగ్రహానికి గంధోత్సవం భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారని ఎన్నారై అమ్ములురెడ్డి తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గంధోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేసి బాబా వారి కృపకు పాత్రులు కావాలని స్థానిక రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎన్నారై గుంటక సుదర్శన్‌రెడ్డి (అమ్ములురెడ్డి) కోరారు.

## పేద,మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**రొంపిచర్ల,మార్చి 22 ప్రభాతవార్త :** పట్నంలోని ఎన్జీవో కాలనీలో ఆదివారం పేద, మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సహాయ కార్యక్రమం జరిగింది. వివరాలను బొళ్ళు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. గుంటూరు కు చెందిన టి ప్రియ వందన ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. వారి తల్లి దండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండటంతో ఫీజులు చెల్లిం చలేని పరిస్థితి నెలకొంది. బొళ్ళు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ సమాచారం తెలుసుకుని రూ. 20వేల రూపాయలను వందనకు అందించారు. కుటుంబ సభ్యులు ఈ సందర్భంగాట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ఫౌండర్ బొల్లు వెంకట కృష్ణారావు, బొల్లు వెంకటేశ్వర్లు, బి. నర్సింహారావు, జష్టి గోపాల కృష్ణ బాబు, మలినేని శ్రీనివాసరావు, బి.వి. ఎ.ఎల్ వరప్రసాదు, బొల్లు రాజేం ద్రప్రసాదు మొదలగు వారు పాల్గొన్నారు.




## తిరువూరు నియోజకవర్గంలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయండి మహాప్రభో

**ఎ కొండూరు, మార్చి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ఈ వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మంచినీటి చలివేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని ప్రజలు ప్రయాణీకులు పాదచారులు తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్తలకు విజ్ఞప్తి చేశారు.

## 'గరికపాటి'వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### -రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు మధ్యాహ్న భోజన పథకం (డొక్కా సీతమ్మ బడి భోజనం) పాఠశాలల్లో విద్యార్థులకు కోడిగుడ్లు అందించడంపై ఆయన చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు.ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల ఆకలి తీర్చేందుకు చేస్తున్న విధానంపై గరికపాటి అలా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు.రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి కంటితుడుగా మాట్లాడడం కాకుండా అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేసి పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారని, అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించడం ప్రభుత్వాల నైతికత బాధ్యత అని సుప్రీంకోర్టు సైతం మధ్యాహ్న భోజన పథకాలపై జోక్యం చేసుకున్న సందర్భాలు ఉన్నాయని, అటువంటి పథకంపై గరికపాటి ఇష్టాను సారంగా మాట్లాడడం తీరును బట్టి చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందించే విధంగా ఉన్నాయని తక్షణమే అతని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ప్రతి నీటిబొట్టూ ప్రాణాధారమే పొదుపు చేసి ప్రాణాలు నిలుపుకుందాం

### -సేవ్ వాటర్ .. సేవ్ పైప్‌లైన్

**తాడేపల్లి,మార్చి 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం సాయంత్రం డోలాస్‌నగర్ ఏరియాలో బాలగంగాధర్ తిలక్ బాలల పార్లమెంట్ గ్రూప్ మీటింగ్ ఏర్పాటుచేసి "ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం" గురించి చైతన్య కల్పించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారం,రంగు,రుచి,వాసన లేని ప్రకృతి ప్రసాదిత ద్రవం నీరు భూమిపై 71శాతం నీరు ఉన్నా,యోగ్యమైంది త్రాగడానికి ఉపయోగపడే నీరు కేవలం 1శాతం లోపే ఉందని అలానే మానవ శరీరంలో సుమారు 60-70శాతం నీరు ఉంటుందని ఇది జీర్ణక్రియకు శరీర ఉష్ణోగ్రత నియంత్రణకు,పోషకాల రవాణాకు అత్యంత నిత్యావసరం అని నీటిని పొదుపుగా వాడటం,కలుషితం కాకుండా చూడడం మన అందరి బాధ్యత అన్నారు.కార్యక్రమంలో బాల గంగాధర్ తిలక్ బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.




## ముగిసిన గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 29వ వార్షిక వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 22,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా శని,ఆదివారాలు రెండు రోజుల పాటు 29వ వార్షిక



వేడుకలు(నవ వింశతి) నిర్వహిస్తున్న కార్యక్రమాలు ముగింపుగా ఆదివారం వార్షికోత్సవ సభ జరిగింది.సభాధ్యక్షులుగా గాయత్రీ మహిళా సంగీత సన్మండలి అధ్యక్షురాలు,ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ పి.విజయ ప్రత్యేక సంచిక ఆవిష్కర్తగా చీఫ్ కార్డియాలజిస్టు పి.వి.రాఘవశర్మ,ఆత్మీయ అతిథిగా గౌరవాధ్యక్షులు గాయత్రి మహిళా సంగీత సన్మండలి పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి.హెచ్.మస్తానయ్యలు పాల్గొని ప్రత్యేక సంచిక ఆవిష్కరణ చేసి,స్వర్ణ పతకాన్ని గాయకులు పెరవలి నాగలక్ష్మి మహతి కి అందించి ఘనంగా సత్కరించారు.అతిథులు న్యూరాలజిస్టు డాక్టర్ పి.విజయను ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరీలో పెరవలి నాగలక్ష్మి మహతి వాగ్గేయ కీర్తనలను వీనుల విందుగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్‌పై సుబ్రహ్మణ్యరాజు, విజయవాడ,మృదంగం సి.హెచ్ సూర్య,గుంటూరు వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను అతిథుల జ్యోతి ప్రజ్వలన,హర్షిణీ ప్రార్థనాగీతంతో ప్రారంభించారు.డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ పూర్వ అధ్యక్షులు కీ.శే.సూర్యకాంతం,శేషురాణి లతో ప్రారంభించిన ఈ సంస్థ 29సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్న విధానాన్ని అభినందించారు.ఇలాగే 100సంవత్సరాలు కొనసాగాలని ఆశిస్తూ కార్యవర్గం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఉపాధ్యక్షులు మాధవపెద్ది విజయలక్ష్మీ,పాటిబండ లలిత,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి,కోశాధికారి మాధవపెద్ది విజయలక్ష్మీ,మాధవీకృష్ణ పాల్గొని అతిథులను,కళాకారులను ఘనంగా సత్కరించారు.

## అరైజ్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ కోచైర్మన్‌గా వాసిరెడ్డి మహదేవ్

**గుంటూరు విద్య మార్చి 22 ప్రభాతవార్త :** జాతీయ మరియు అంతర్జాతీయ విద్యా విధానాలైన సిబిఎస్ఈ, సిఐఎస్ సిఈ, ఐబి మరియు కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో కలిసి విద్యా నాణ్యతను పెంచేందుకు ఏర్పాటు చేయబడిన ప్రతిష్టాత్మక సంస్థ ఖిఅసోసియేషన్ ఫర్ రీఇన్వెంటింగ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ఖి (అరైజ్). ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ కోచైర్మన్‌గా వివా మరియు వివిఐటి విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ నియమితులయ్యారు. మార్చి 21న వారణాసిలో జరిగిన 202627 అసోసియేషన్ వార్షిక సమావేశంలో ఈ నియామకం జరిగినట్లు వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా పాఠశాలల యాజమాన్యాలను అనుసంధానిస్తూ, ఉత్తమ విద్యా విధానాలను పంచుకోవడానికి మరియు నియంత్రణ సంబంధిత విషయాలను పరిష్కరించడానికి ఈ సంస్థ ఒక ముఖ్యమైన వేదిక అని ఆయన పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు మరియు ఉత్తమ పద్ధతుల ద్వారా కె 12 విద్యలో మార్పులు తీసుకురావడంపై ఈ సంస్థ దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. పాఠశాలల్లో అనుభవపూర్వక అభ్యాసం , సాంకేతికతతో కూడిన తరగతి గదులు (ఏఐ, రోబోటిక్స్) మరియు పటిష్టమైన భద్రతా ప్రమాణాలను ప్రోత్సహించడం ఈ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన వెల్లడించారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, మార్చి 22, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోవిందు శంకర శ్రీనివాసన్ తన మనవరాలు యషిక క్షేత్ర పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం వినూత్నంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక చీరాల రోడ్డులోని బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఘనంగా అన్నదానం చేశారు.ఈ సందర్భంగా గోవింద




శంకర శ్రీనివాసన్ తన మిత్రులతో కలిసి వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించారు. తన కుమారుడు వెంకట సత్య సాయి కిరణ్, డాక్టర్ గోవిందు తేజస్విని దంపతుల కుమార్తె యషిక క్షేత్ర భవిష్యత్తు బాగుండాలని, వృద్ధుల ఆశీస్సులు ఆమెకు తోడుండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు అండగా నిలుస్తున్న ఆశ్రమ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్, ఆరాధ్యుల రామకృష్ణలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకలో అల్లిమియా, షబ్బీర్, తోట లక్ష్మీనారాయణ, వట్టెం శ్రీనివాసరావు, నిమ్మల మురళీకృష్ణ తదితరులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టణ ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు : డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతురు చేస్తుండటంతో నరసరావుపేట పట్టణ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వైసిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు 25 వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఎవరు కూడా ఇళ్ళ దగ్గరకు వచ్చి చెత్త తీసుకుపోవటం లేదని చెబుతున్నారని అన్నారు. నరసరావుపేటలో 260 మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారని, వీరందరూ ఎక్కడ పని చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సిబ్బంది పనులకు రాకుండానే హాజరు వేస్తున్నాడని, హాజరు వేయడానికి ఒక్కొక్కరి వద్ద నుంచి పదివేల రూపాయలు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే ఈ సానిటరీ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేయాలన్నారు. అధికారులెవ్వరూ స్థానిక ఎమ్మెల్యే మాట వినే పరిస్థితి లేదని, అసెంబ్లీ సాక్షిగా ఆయనే తన గోడు వెళ్ళబోసుకున్నారని తెలిపారు. అధికారులు ఎవరూ ఎమ్మెల్యే మాట వినే పరిస్థితి లేనందున జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పట్టణంలో శానిటేషన్ సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చాలామంది తమ పెన్షన్లు రద్దు చేశారని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. నియోజకవర్గంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, పెద్ద హోటల్స్ నుంచి చిన్న టిఫిన్ సెంటర్లు కూడా నడుపుకునే పరిస్థితి లేదన్నారు. కమర్షియల్ సిలిండర్ ఒక్కొక్కటి 3500 రూపాయలు బ్లాక్లో ధర పలుకుతుందని, చిన్న సిలిండర్ కొనాలన్నా బ్లాక్ లో 2000 రూపాయలు ధర చెబుతున్నారని అన్నారు. నరసరావుపేటలో ఎక్కడ పర్మినెంట్ అధికారులు లేరని, ఇన్చార్జిల మయంగా ఉదన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీ కమిషనర్, ఆర్డిఓ, డిఆర్ఓ, డిఎస్పి ఈ రకంగా అధికారులు అందరూ ఇన్చార్జిలేనని, ఇన్చార్జిలతో పరిపాలన ఎలా సక్రమంగా కొనసాగుతుందని అడిగారు. తక్షణమే శాశ్వత అధికారులను నియమించేందుకు కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళిత మహిళపై సోషల్ మీడియా వేదికగా జనసేన కౌన్సిలర్ వ్యాఖ్యలు బాధాకరం

### - వైకాపా సమన్వయకర్త డాక్టర్ 'గజ్జల'

**సత్తెనపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** సత్తెనపల్లి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతిపై జనసేన పార్టీ కౌన్సిలర్ రంగశెట్టి సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు ఇచ్చి రోజులు గడుస్తున్నా, పోలీసులు ఏక పక్షంగా వ్యవహసారిస్తున్నారని ఆరోపించారు. జరిగిన ఘటన ను కౌన్సిల్ వేదిక గా అడిగిన స్పందన లేదని తెలిపారు. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడమే పనిగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవన్నారు. అధికారం శాశ్వతం కాదని కూటమి నేతలకు హితువు పలికారు. జనసేన కౌన్సిలర్ అసభ్య పదజాలంతో మాట్లాడిన పోలీసులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైసీపీ కార్యకర్తల మీద నిత్యం ఏదో ఒక కేసు కడుతూనే ఉన్నారని అన్నారు. దళిత మహిళ అయిన స్వాతికి న్యాయం జరిగే వరకు న్యాయం పోరాటం చేస్తామని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి చిలక జైపాల్ తెలియజేశారు. మహిళ పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇస్తే సుమోటోగా కేసు రిజిస్టర్ చేయాలని, తదనంతరం ఎంక్వయిరీ చేసి బాధితురాలికి తగిన న్యాయం చేయాలన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, చట్టం అందరికీ సమానమని సీనియర్ నాయకులు వైసీపీ పక్కాల సూరిబాబు అన్నారు. తనకు నాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తానని కొనతం స్వాతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముప్పాళ్ళ తిరునాళ్ళ ఉత్సవాలు

**ఈపూరు, మార్చి22, ప్రభాతవార్త:** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ళ ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే



జీ.వీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా మన సాంప్రదాయ విలువలను మరింత బలపరుస్తాయని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావర్ల జగ్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వనికుంట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**ఈపూరు, మార్చి22, ప్రభాతవార్త:** మండలంలోని వనికుంట గ్రామంలో స్వర్గీయనందమూరి



తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన స్ఫూర్తితో నేడు రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ రావర్ల జగ్గారావు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ఈపూరు, మార్చి22, ప్రభాతవార్త:** ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్లలోని త్రికోటేశ్వర వైన్స్, బొల్లాపల్లి మండలంలోని పరమేశ్వర వైన్స్, వెంకటేశ్వర వైన్స్, ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలోని వీరాంజనేయ వైన్స్ మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. మద్యం నిల్వలను పరిశీలించి, టి.పిలతో సరి పోల్చుకోవడం జరిగింది. దీనికి ముందుగా డెకాయ్ ఆపరేషన్‌లు చేసి సదరు మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం ధరలు నిర్ధారించుకోవడం జరిగింది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి, కల్తీ మద్యం, నకిలీ మద్యం, గంజాయి తదితర మాదకద్రవ్యాలు,



కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలపాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. మద్యం దుకాణాల మీద పర్యవేక్షణ కోసం ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమీక్ష సమావేశం

**పెదకూరపాడు, మార్చి22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో సాగునీటి సరఫరా, కాలువల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పనితీరుపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇరిగేషన్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌లు, సంబంధిత



అధికారులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా క్రమబద్ధమైన పంపిణీ విధానం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక వల్ల నీటి ప్రవాహం తగ్గిపోతున్న నేపథ్యంలో, పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలు, డిస్ట్రిబ్యూటరీలు అన్నింటినీ శుభ్రపరచి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేయని మోటార్లు, విద్యుత్ సమస్యలు, యాంత్రిక లోపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేపట్టి రైతులకు నిరంతర సాగునీటి సరఫరా ఉండేలా చూడాలని చెప్పారు. రైతుల అవసరాలు, పంటల పరిస్థితులు, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపట్టాలని తెలిపారు. సమన్వయంతో పనిచేసి గరిష్ట ప్రయోజనం రైతులకు అందించాలని సూచించారు. అలాగే, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు ఫీల్డ్ స్థాయిలో అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్యవంతమైన ప్రపంచం కోసం,పరిశుభ్రమైన నీరు చాలా ముఖ్యం

### -ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

**క్రోసూరు( మార్చి 22 ప్రభాతవార్త) :** లమే జీవనాధారం అని, నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడే లేదని, ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచినీరు ప్రస్తుతం కలుషితం అవుతున్నాయని, అవసరానికి మించి నీటిని వాడుతూ నీటిని వృధా చేస్తున్నామని, దీంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడవచ్చునని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు మార్చి 22 ఆదివారం "ప్రపంచ జల దినోత్సవం" సందర్భంగా ఆయన పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు పీహెచ్సీలో నీటి కొరత వలన కలిగే అనర్థాలు, నీటి కలుషితం వలన జరిగే పరిణామాలు, వర్షపు నీటి నిల్వ ప్రాముఖ్యత గూర్చి వివరించారు భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని ఒడిసి పట్టి ఆ నీటిని సక్రమంగా వినియోగించడం, నీటి దుర్వినియోగాన్ని అరికట్టటం ఈ ప్రపంచ జల



దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు "నీరు ప్రవహించే చోట్ల సమానత్వం పెరుగుతుంది"అనేది నేటి నినాదం అని పేర్కొన్నారు కాంక్రీట్ జంగిల్ తో వర్షపనీరు భూమిలోకి పోకపోవుట, వాతావరణ కాలుష్యం, వాతావరణ మార్పుల వల్ల వర్షపాతం తగ్గి దీర్ఘకాలిక కరువుకు దారితీస్తుంది అని అన్నారు అటవీ సంపద నరికివేత వల్ల భూగర్భ నీటి నిలవ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది అన్నారు వ్యవసాయంలో అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల కాలుష్యం ఏర్పడుతుందన్నారు పారిశ్రామిక వ్యర్థాలు, మలిన జలాలు భూమిలో ఇంకి జల వనరులను కలుషితం చేస్తున్నాయి అన్నారు వర్షపు నీటి నిల్వ, ప్రతి వర్షం నీటి చుక్క నిల్వ చేయడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటం, పరిశ్రమ వ్యర్థాలు రసాయన ఎరువులు నేరుగా భూమిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం, డ్రిప్ ఇరిగేషన్ నీటి వృధాను అరికట్టటంలో సమాజంలో ప్రతి ఒక్కరు చైతన్యం తీసుకురావాలన్నారు నీరు త్రాగి ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా చాలామంది పిల్లలు అతిసారం బారిన పడుతున్నారని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారన్నారు భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తర్వాత ముఖ్యమైనది నీరే అని పేర్కొన్నారు నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారమని కావున నీటిని వృధా చేయకుండా సమాజాన్ని కాపాడాలని శాంసన్ ఈ సందర్భంగా కోరారు

# పల్నాడు జిల్లా వార్త



## గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

### -చీఫ్‌విప్ జీవీ,డీసీసీబీ మక్కెన

**ఈపూరు, మార్చి22, ప్రభాతవార్త:** మండలంలోని వనికుంట గ్రామం ఎస్సీ కాలనీలో సుమారు రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు ఆదివారం



ప్రారంభించారు. జీ.వీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావర్ల జగ్గారావు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్ లో ఖిప్రజా సమస్యల పరిష్కార వేదికఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పి.జి.ఆర్.ఎస్ లో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలి. అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలి. అర్జీదారులు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు. అందులో భాగంగా సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుని ఫోన్ నంబర్‌కు మెసేజ్ వస్తుందన్నారు. ప్రజల అర్జీలను జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా స్వీకరిస్తారు. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు. అంతేకాక మీ కోసంఖి 1100 కాల్ సెంటర్‌ద్వారా అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే సమస్యలను నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వం కల్పించిన "1100" టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని, అలాగే, **meekosam.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

## ఈనెల 24న కోటప్పకొండలో సామూహిక అక్షరాభ్యాసం

**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** ఈనెల 24న నరసరావుపేట మండలం కోటప్పకొండలో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానములో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనరు డి.చంద్ర శేఖర్ ఆదివారం వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమం హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే చిన్నారులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పశువుల ఆరోగ్యమే రైతుకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 22 ప్రభాతవార్త:** పశువుల ఆరోగ్యమే రైతుకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో దుర్గి వ్యవసాయ



మార్కెట్ సౌజన్యంతో పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులనుద్దేశించి మాట్లాడుతూ పాడిపంటలు సుభిక్షంగా ఉన్నప్పుడే రైతు జీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధులు, జీవాలకు సోకే నట్టలు వ్యాధులను ముందుగానే గుర్తించి, వైద్య చికిత్సలు చేయిస్తే నష్టం తక్కువగా ఉంటుందన్నారు. వైద్యుల సూచనల మేరకు పశువుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో రూ.60 వేల కోట్లు కేటాయించారన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువతకు ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే వైసీపీ మూకలు విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసమూర్తి, అసిస్టెంట్ సర్జన్ మల్లారెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ ధర్నా గోడప్రతుల ఆవిష్కరణ

**కారంపూడి, మార్చి 22 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఈ నెల 24న తలపెట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలంటూ స్థానిక ఆదినారాయణ కాలనీలో గోడప్రతులను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 24న మండల తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర



సంవత్సరాలైనా ఇంతవరకు లబ్ధిదారులకు ఎలాంటి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వలేదన్నారు. ఇళ్ల స్థలం ఇచ్చి కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. కారంపూడి సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ, నివాసం అవసరమని అవి సాధించే వరకు పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇంతవరకు అమలు జరపలేదన్నారు. తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం కొత్తపేరుతో కాలయాపన చేస్తూ ఈ పథకానికి తూట్లు పొడుస్తుందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామన్న కూటమి నాయకులు ఇప్పుడేమీ మాట్లాడటం లేదని, తక్షణమే చదువుకున్న నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారంపూడి మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, ఏపీ మహిళా సమైక్య పల్నాడు జిల్ల అధ్యక్షులు ఏకే నాగమణి, సుభాని, సైదాబీ, కోటేశ్వరమ్మ, వరలక్ష్మి, నూర్ హర్షద్, ఏకే మణికంఠ, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అంజుమన్ కాంప్లెక్స్ షాపుల అక్రమ కేటాయింపులు సహించేది లేదు : డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :** నరసరావుపేట అంజుమన్ కాంప్లెక్స్ లో ఎప్పటి నుంచో వ్యాపారాలు చేసుకుంటున్న 72 మందికి కచ్చితంగా షాపులను కేటాయించాలని, లేని పక్షంలో అంజుమన్ కాంప్లెక్స్ ఎదుట వైసీపీ రిలే నిరాహార దీక్షలు చేపడుతుందని వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్మాణంలో ఉన్న అంజుమన్ కాంప్లెక్స్ ను డాక్టర్ గోపిరెడ్డి సందర్శించారు. వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న జామియా మసీదు, అంజుమన్ కాంప్లెక్స్ వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలమన్నారు. 2018 లో అప్పటి టిడిపి ప్రభుత్వం అక్కడి షాపులను కూల్చి వేయడం జరిగిందన్నారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం కమిటీ ని ఏర్పాటు చేసి 72 షాపులు నిర్మించేందుకు అనుమతులు తీసుకువచ్చామని చెప్పారు. కాంప్లెక్స్ నిర్మాణానికై తాము 2022లో వక్ఫ్ బోర్డు సీఈఓ దగ్గర నుంచి ఆర్డర్ కాపీ కూడా తీసుకువచ్చామని చూపించారు. 72 షాపుల వారినుంచి రూ. 2 లక్షలు చొప్పున తీసుకొని మిగతా మొత్తము వక్ఫ్ బోర్డు వేసుకుని కన్స్ట్రక్షన్ నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయన్నారు. ఆ సమయంలో టిడిపికి చెందిన కొందరు మైనార్టీ నాయకులు కోర్టుకు వేసి షాపుల నిర్మాణాన్ని ఆపారన్నారు. ఇప్పుడు అంజుమన్ కమిటీ ఛైర్మన్ రహమత్ అలీ, తానే ముత్తవల్లిని అని, తన కింద 26 షాపులు ఉన్నాయని చెబుతున్నాడని అన్నారు. అతను ఓ సంఘాన్ని ఏర్పాటు చేయించి, అందులో అతని కుటుంబ సభ్యులను చేర్చి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. 26 షాపులు కేటాయించే బాధ్యత తనదేనని, అందులో నాలుగు షాపులను 9 లక్షల చొప్పున (రూ.36 లక్షలు) ఇప్పటికే అమ్ముకున్నారని, అంతేకాకుండా షాపులు కట్టడానికి ఫస్ట్ ఫ్లోర్ పర్మిషన్ లేకపోయినా నిర్మాణాలు చేపట్టేందుకు పూనుకుంటున్నాడని చెప్పారు. ఈ విషయమే జిల్లా కలెక్టర్ కు, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు కూడా తాము కంప్లైంట్ చేశామని చెప్పారు. దీనిపై స్పందించిన వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ తనకు




తెలియకుండా ఇంత జరుగుతుందా అని గత రెండు వారాల క్రితం ఒక రిపోర్టు ఇచ్చారని చెప్పారు. దీనిపై కోర్టు స్టే ఆర్డర్స్, షోకాజ్ నోటీసు ఇచ్చిందన్నారు. మొదటి నుంచి ఇక్కడ వ్యాపారాలు చేసుకున్న 72 మందికి మొదటగా షాపులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏం చేస్తున్నారన్నారు. ఈ నూతన సంఘం ఎమ్మెల్యే పేరుతో కూడా చందాలు వసూలు చేసి, చలానాలను అందజేయడం ఘోరం అన్నారు. 72 మందికి షాపులు కచ్చితంగా కేటాయించాలని ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. దీనికోసం కోర్టు కైనా వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదో అదనపు జిల్లా జడ్జి ప్రియదర్శిని

**గురజాల, మార్చి 22 ప్రభాతవార్త :** నీటి వనరులను సంరక్షించుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, పదో అదనపు జిల్లా జడ్జి గంట ప్రియదర్శిని అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మండలంలోని పులిపాడు లో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నీరు వ్యవసాయానికి మాత్రమే కాదు, నిత్యావసరాలకు చాలా అవసరమన్నారు. నీటిని కలుషితం, వృదా చేయకుండా భవిష్యత్ తరాలకు అందేలా మన వంతు కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు ప్రామిసరి నోట్ ప్రాముఖ్యత, ఎఫ్ఐఆర్, మహిళా చట్టాలపై వివరించారు. సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ జానీబాషా తాగునీరు, సాగునీరు ఆవశ్యకతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది తిరుమలేశ్వరరావు, ఎస్ఐ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకు మించిన సంతృప్తి లేదు : ఎస్ఐ టి శివరామకృష్ణ

**యడ్లపాడు, మార్చి 22, ప్రభాతవార్త :** సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని యడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట పంచాయతీ పరిధిలో గల బున్నీ నగర్‌లో కుష్టు వ్యాధి ప్రభావిత కుటుంబాలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరుకు చెందిన సర్వీస్ విత్ లవ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రసంగించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉంటుందన్నారు. సామాజిక వెలివేతకు గురవుతున్న కుష్టువ్యాధి కుటుంబాలను మనలో ఒకరిగా ఆదరిస్తూ.. సమాజం గౌరవప్రదంగా చూడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వివిధ సేవా కార్యక్రమాలతో వారికి చేయూతను అందిస్తూ మళ్ళీ సాధారణ జీవితంలోకి ఆహ్వానించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. విధి వంచితులకు భరోసానిస్తూ ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ నిర్వాకులను, దాతలను ఎస్ఐ అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు ముచ్చు వేళాంగిణి బాబూరావు మాట్లాడుతూ..సంకూరి ప్రసాదరావు జ్ఞాపకార్థం, ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు ఇక్కడే చేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీలోని 61 కుటుంబాలకు నూతన వస్త్రాలను ఎస్సై శివరామకృష్ణ అందజేసారు. కాలనీపెద్దలు సంస్థ ప్రతినిధులకు, అతిథి ఎస్ఐను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వర్గీయ ప్రసాదరావు సతీమణి వజ్రమ్మ, కుమారులు సంకూరి రాజారత్నం, దేవరాజు, దేవయ్య, ఆయన కుమార్తె కోటేశ్వరమ్మ, రాజ్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గరికపాటి క్షమాపణ చెప్పాలి

### -జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు,న్యాయవాది ఎం. ఏడుకొండలు

**సత్తెనపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు బేషారతుగా ప్రభుత్వ పాతశాల విద్యార్థులందరికీ క్షమాపణ చెప్పాలని జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు, న్యాయవాది ఎం. ఏడుకొండలు అన్నారు. ప్రభుత్వ పాతశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పెట్టే భోజనం, ఇచ్చే సౌకర్యాలను శోభనం పెళ్ళికొడుకుతో పోల్చటం అతని స్థాయిని తెలియజేస్తుందన్నారు. చదువు కోవాలంటే, చదువు రావాలంటే పౌష్టిక ఆహారం అవసరం అన్న కనీస జ్ఞానం లేకపోవడం పండితుడని చెప్పుకునే అతనికి లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వ పాతశాలలో చదువుకునే విద్యార్థులు గరికపాటి కుటుంబ సభ్యులు లాగా మూడు పూటల నేతిలో చేయి మునిగేలా పంచభక్ష పరమాన్నాలు తినేవాళ్లు కాదన్న విషయం ఆయన గుర్తుంచుకోవాలన్నారు. విద్య ప్రాథమిక హక్కు అనే విషయం తెలిసుంటే అంత అధమమైన మాటలు మాట్లాడన్నారు. పేదలన్న, పేద విద్యార్థులన్న అత్యంత చులకన భావంతో అత్యంత దారుణమైన మాటలను బట్టి గరికపాటి ఎంత ఘనాపాటో ప్రతి ఒక్కరికి ఈపాటికే అర్థం అయిందన్నారు. తెల్లారితే పనికి పోయి, సాయంత్రానికి వచ్చే కటిక పేదలు మాత్రమే ఈరోజు ప్రభుత్వ



స్కూల్లో చదువుతున్నారన్న విషయం అతనికి తెలిసే అవకాశం లేదన్నారు. అందుకే ఇలాంటి వృద్ధ ప్రేలాపనలు మాట్లాడుతున్నారని, ఇకనైనా కనీస ఇంకిత జ్ఞానంతో మాట్లాడాలని హితవు పలికారు. ప్రభుత్వాలకి విద్య అందించడానికి, వాళ్లకి తగిన సౌకర్యాలు కల్పించడానికి డబ్బుల్లేవని బాధపడుతున్న గరికపాటి నరసింహారావు తన డబ్బు ఏదో ఇస్తున్నట్టు అంతలా బాధపడటం చూస్తుంటే ఆయన పరిస్థితి చూసి జాలేస్తుంది అన్నారు. ప్రపంచ దేశాలు ఆయా దేశాల్లో విద్యార్థులకు ఎటువంటి సౌలభ్యాలు కల్పిస్తున్నాయో, ఎంత ఖర్చు చేస్తున్నాయో కనీస అవగాహన లేకుండా, తెలుసుకోకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడిన గరికపాటి క్షమాపణ చెప్పకపోతే ఖచ్చితంగా తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ స్కూలు విద్యార్థులను పెళ్ళికొడుకుల అంటూ విద్యార్థులను కించపరచడమే కాకుండా, లక్షల రూపాయల్లో జీతాలు తీసుకుని ఉపాధ్యాయులు పిల్లలకు పెట్టిన గుడ్లు లెక్క రాయడం, వాళ్ల కర్మని చెప్పటం బాధాకరం. ప్రభుత్వాలు మిడ్ డే మిల్సుకు బిల్లులు ఇవ్వటం లేదంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అవమానించిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పేదపిల్లలకు ఇచ్చే గుడ్డు మీద పడి ఏడుస్తున్న గరికిపాటి నరసింహారావుని ఈ సమాజం అసహ్యించు కుంటుందన్నారు. విద్యార్థులకు ఇచ్చే సౌకర్యాలు భిక్ష కాదు వాళ్ళ హక్కు అన్న విషయం ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు.

## రంజాన్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబం

**పెదకూరపాడు, మార్చి22, ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, కరీముల్లా ఆహ్వానం మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు





భాష్యం ప్రవీణ్ సతీమణి కుటుంబ సభ్యులతో సహా హాజరై వారి కుటుంబానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ ,రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గుడిపూడి చిన్న రాజు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రాంగోపాలరావు గల్లా బాబురావు, తెలుగు రైతు విభాగం కార్యదర్శి భాష్యం ఆంజనేయులు ,మక్కెనసాగర్, నెల్లూరి మల్లికార్జునబాలయ్య, మద్దిరాల గంగాధర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# బాపట్ల జిల్లా వార్త



## హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి



**నిజాంపట్నం, మార్చి 22, ప్రభాతవార్త:** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించాలని నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరపతిరావు అన్నారు. నో యాక్సిడెంట్ డేలో భాగంగా ఆదివారం స్థానిక హార్బర్‌రోడ్‌లో వాహనచోదకులకు హెల్మెట్ ధరించటంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించటంవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చన్నారు. ప్రమాదాల నివారణకు ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాహనచోదకులు పాల్గొన్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్లకు వైకాపా సత్కారం

**రేపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:** ఐదేళ్ళ పురపాలక పదవీకాలంలో ప్రజల సంక్షేమం కోసం సేవలు అందించిన తాజా మాజీ వైకాపా కౌన్సిలర్లు అభినందనీయులని వైకాపా రేపల్లె నియోజకవర్గ



సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ అన్నారు.ఆదివారం రేపల్లె పట్టణంలో తాజా మాజీ కౌన్సిలర్లను సత్కరించారు.అలాగే రేపల్లె నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులై రేపల్లెకు వచ్చిన సందర్భంగా పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైకాపా రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయి కన్వీనర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిమటా బాలాజీ,చిత్రాల ఓబేదు,యార్లగడ్డ మదన్‌మోహన్ మాలవ్య,మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవర్గాలకు బాసటగా వాసవి క్లబ్స్ సేవలు కొనసాగాలి

**రేపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:** సమాజంలోని పేదవర్గాల సంక్షేమానికి బాసటగా వాసవి క్లబ్స్ సభ్యులు సహకారాన్ని అందించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు.ఆదివారం భట్టిప్రోలు వాసవి క్లబ్,వనిత కుబేర క్లబ్,వెల్లటూరు వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా గవర్నర్ నంబూరు నాగభూషణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హజరత్తయ్యగుప్తా మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తోడ్పాటుగా క్లబ్స్ సభ్యులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పొన్నూరు, గుంటూరు, రాజోలు, నగరం,పేటేరు,వెల్లటూరు,బాపట్ల ప్రాంతాల వాసవి క్లబ్స్,కుబేర వనిత వాసవి క్లబ్స్ అధ్యక్ష



కార్యదర్శులతో పలు అంశాలకు సంబంధించి ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె సుబ్బారావు,బూర్లె రామప్రసాద్,చెన్నా వెంకటేశ్వరరావు,తూనుగుంట్ల నాగభూషణం, ఎం.జగదీష్,పెనుగొండ నాగరాజ కుమారి, శిరం పద్మావతి,శిరం మాధురిదేవి తదితరులు పాల్గొన్నారు.క్యాబినెట్ సమావేశానికి హాజరైన అతిథులకు కాళంగి జగన్మోహనరావు,కళావతి దంపతుల కుమారుడు వీరవెంకట పాండురంగారావు పూర్తి సహాయ సహకారాలు అందించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**నగరం, మార్చి 22, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె చైర్మన్ డాక్టర్ వసంత వీర రాఘవయ్య అన్నారు. ఆదివారం మంత్రి పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్ ఆర్ ఐ గోగినేని



రవీంద్రబాబు కుమార్తె కమలిక మరియు విజయవాడ మణిపాల్ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 25 మంది మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ మెమోగ్రామ్, పాప్స్మయర్ టెస్టులు చేశారు. ఫోకస్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివకోటేశ్వరరావు, న్యూరాలజీ డాక్టర్ ఇమ్మానియేల్, సర్పంచ్ కంతేటి ప్రమీలా దేవి, గ్రామ పెద్దలు, మేక రాధాకృష్ణమూర్తి, మణిపాల్ హాస్పిటల్ సిబ్బంది వెంకట్, వినోద్, ప్రశాంత్ ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నాదెండ్ల సమక్షంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం



**కొల్లిపర, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతారని మండల తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొల్లిపర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం(పిజిఆర్ఎస్)జరుగుతుందని చెప్పారు.ప్రజలు తమ సమస్యలు, వినతులను నేరుగా అర్జీల రూపంలో అందజేసి ప్రయోజనం పొందాలని ఆయన కోరారు.ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ విజ్ఞప్తి చేశారు.

## మాఎపి ఆధ్వర్యంలో అష్టదిగ్గజాలకు ఉగాది పురస్కారాలు : దర్శకుడు దిలీప్ రాజా

**తెనాలి టౌన్, మార్చి22,(ప్రభాతవార్త):** అష్టదిగ్గజముల పేరిట మార్చి31 న తెనాలి పట్టణంలో వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మంది ప్రతిభావంతులకు మూవీ ఆర్టిస్ట్స్(మాఎపి) అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ఉగాది పురస్కారాలను అందజేస్తున్నదని సంస్థ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.స్థానిక మాఎపి కార్యాల్నయలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెనాలి రత్న ఫార్చ్యూన్ కల్యాణమండపంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాల సంబరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ



సంస్థ అష్టదిగ్గజాలుగా ఎన్నిక చేసిన ప్రముఖుల్లో (1)రాష్ట్రంలో ప్రమాదాల నివారణలో 2025 సంవత్సరానికి గాను ప్రథమ స్థానం పొందిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,(2)కుష్టురోగులకు ఎయిడ్స్ పీడితులకు సాయం చేస్తున్న హార్వెస్ట్ ఆఫ్ ఇండియా అధినేత కత్తెర సురేష్ కుమార్(3)అనాథ శవాల దహన సంస్కారి కుర్రా శ్రీను (4)ఉచిత వైద్య శిబిరాల శిఖ్నర డాక్టర్ డి.శారద (5)వృద్ధుల గుండె చప్పుడు,గాంధీ వృద్ధాశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి (6)కూచిపూడి నృత్య కళాకారిణీ తేజస్వి ప్రఖ్య (7)షార్ట్ ఫిల్మ్స్ ఉత్తమ నటి సుజిత(8)యూట్యూబ్ ఉత్తమ కేరెక్టర్ నటి సాయిప్రకర్షలను మాఎపి జ్యూరీ ఎన్నిక చేసిందని దిలీప్ రాజా వివరించారు.వివిధరంగాల్లో ఆయా వ్యక్తులు చేసిన సేవలను గుర్తించి అష్టదిగ్గజాలు నామకరణంతో ఖిమా ఎపిఖి సత్కరిస్తుందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో దర్శకుడు అచ్చన శ్రీనివాస యాదవ్ ,పెదరావూరు ఫిలిం స్టూడియోస్ మేనేజర్ పినపాటి సురేష్ బాబు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానం మాదిగలకు అన్యాయం

-ఎంఆర్పిఎస్ లీగల్ సెల్ కన్వీనర్ నాగరాజు మాదిగ

**తెనాలి టౌన్, మార్చి22,(ప్రభాతవార్త):** సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ ప్రక్రియ విధానంలో మాదిగ జాతికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ పేర్కొన్నారు.ఈ మేరకు పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోస్టర్ ప్రక్రియలోని లోపాల



వలన మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం జరుగుతుందని,దీనికి వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్ అయిన నేను హైకోర్టును ఆశ్రయించగా పిటీషన్(ఫిల్)ను స్వీకరించిన హైకోర్టు, ప్రభుత్వానికి నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయవలసినదిగా హైకోర్టు కోరిందని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ హైకోర్టులో ఫిల్ దాఖలు చేసిన చిలువూరు నాగరాజు మాదిగను అభినందిస్తున్నామని లోపాలను సరిచేసి అన్ని ఉప కులాలకు సమ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరుతున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ,జిల్లా ఇన్చార్జ్ కొమరాల శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర నాయకులు నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ పాల్గొన్నారు.

## 29 నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూనీలా రాజ్యలక్ష్మీ సమేత శ్రీ చెన్నకేశవస్వామివారికి వార్షిక బ్రహ్మోతవాలు ఈ నెల 29వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు జరుగుతాయని కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక దేవాలయంలో ధర్మర్తల మండలి సభ్యులతో కలిసి అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల విషయాలను వివరించారు. 29 రాత్రి 9గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ ధ్వజారోహణముతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి 7గంటలకు శ్రీ రామలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో భజన కాలక్షేపము జరుగుతాయన్నారు. 30వ తేదీ నిత్యవిధితో పాటు రాత్రి 7.30గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్లకు చలువ చొప్పరంపై గ్రామోత్సవం జరుగుతుందన్నారు. శ్రీ సాయి గణేష్ కోలాట బృందం వారిచే కోలాట ప్రదర్శన జరుగుతాయన్నారు. 31వ తేదీన రాత్రి 8గంటలకు పొన్నమాను ఉత్సవం, ఏప్రిల్ 1వ తేదీన రాత్రి 8గంటలకు భజన కాలక్షేపము, 9గంటలకు గజవాహనోత్సవం, రాత్రి 11గంటలకు ఎదురుకోలోత్సవం, అనంతరం శ్రీ భూనీలా రాజ్యలక్ష్మీ సమేత శ్రీ చెన్నకేవశస్వామివార్ల కళ్యాణోత్సవం జరుగుతాయన్నారు. 2వతేదీన ఉదయం 6గంటలకు గరుడోత్సవం, సాయంత్రం 4గంటలకు రథాంగహోమము, రథబలిహరణము, దివ్య రథోత్సవం జరుగుతాయన్నారు. రాత్రి 8గంటలకు భరత నాట్య ప్రదర్శన జరుగుతుందన్నారు. 3వ తేదీ ఉదయం 9గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవము 11గంటలకు అన్న ప్రసాద వితరణ,



రాత్రి 10గంటలకు భేరితాడనము, అంగహోమము, మూగబలి, కంకణ విసర్జనము, ధ్వజావరోహణము కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రతి రోజు రాత్రి 8గంటలకు ద్వాదశ ప్రదక్షిణయుక్త పవళింపుసే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని, స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సజావుగా సాగేవిధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీ వినీ ఎరుగని రీతిలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ దాసరి సింగయ్య, సభ్యులు జంపని చెంచురామయ్య, నారాయణం శ్రీధర్, కూచిపూడి నాగరాజు, జూపల్లి జయచంద్ర, నర్రా విజయలక్ష్మి, చెరుకూరి శివపార్వతి, మండలం శివపార్వతి, కొల్లూరి అప్పారావు, అద్దూరి త్రివేణి, అన్నం సరోజిని, ఎక్స్ అఫిషియో సభ్యుడు నారాయణం రవిబాబు తదితరులున్నారు.

## పోగొట్టుకున్న రూ.29 వేలు అందజేత

**కొల్లిపర, మార్చి 29, ప్రభాతవార్త:** రహదారిపై పోగొట్టుకున్న నగదును విచారణ జరిపి అందజేయడం జరిగిందని కొల్లిపర ఎస్ఐ ఎన్ఎస్ ప్రసాద్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ తూములూరు క్రాస్ రోడ్ వద్ద రూ.29 వేల విలువైన రూ.500 నోట్ల రూపాయల కట్ట పడిఉండటాన్ని గమనించిన అశ్విన్‌రెడ్డి ఆ నగదును తీసి కోటిరెడ్డికి అప్పజెప్పి పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని చెప్పగా తమ వద్దకు చేరిందని చెప్పారు.ఈ నేపథ్యంలో తూములూరు గ్రామానికి చెందిన సిద్ధల ఇస్సాకు ఆ



డబ్బులు తనవేనని పోలీస్ స్టేషన్‌కు రాగా సిసి కెమేరాల పరిశీలన ఆధారంగా ఆ నగదును అందజేశామని ఎస్ఐ ఎన్ఎస్ ప్రసాద్ తెలిపారు.తెనాలిలో బంగారం షాపులో సిద్ధల ఇస్సాకు కమ్మలు కుదువ పెట్టి రూ.29 వేలు నగదు తెచ్చుకున్న ఆధారాలను నిర్ధారించుకుని అందజేసినట్లు ఎస్ఐ స్పష్టం చేశారు.

## లాడ్జీల యజమానులు రికార్డులు పక్కాగా ఉంచుకోవాలి : అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త:** లాడ్జీల నిర్వాహకులు లాడ్జీకి సంబంధించిన అన్ని రికార్డులను పక్కాగా ఉంచుకోవాలని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని లాడ్జీలు, హోటళ్ళు, డార్మిటరీస్‌లో తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పౌరులు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం వంటి అంశాల కోసమే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లాడ్జీలలో జరుగుతున్న కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించడం, గంజాయి నియంత్రణతోపాటు మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగంపై నియంత్రణ వంటి విషయాలపై పోలీసులు నిఘా ఉంటుందన్నారు. లాడ్జీల నిర్వాహకులు అతిథుల నమోదు విధానం, సరైన విధంగా నిర్వహణ, సీసీటీవి కెమెరాల వ్యవస్థ పనితీరు, రికార్డింగ్ నిల్వ తదితరాలను పరిశీలించారు. లాడ్జీల్లోని ప్రతి గదిని తనిఖీ చేసి బస చేసిన



వ్యక్తులు వివరాలను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను సేకరించి, అవసరమైతే వారి ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా ధృవీకరణ చేపట్టారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద విషయాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## తెనాలిలో రాములోరి కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

**తెనాలి టౌన్ ,మార్చి22,(ప్రభాతవార్త):** రెండు భద్రాద్రి గా పేరుందిన తెనాలి పట్టణంలో రాబోవు శ్రీరామనవమి వేడుకలకు పట్టణంలోని రామాలయాలు ముస్తాబవుతున్నాయి. శ్రీరామనవమి పండుగ అనగానే ప్రజలందరికీ భద్రాచలం తరువాత మరల ఆ స్థాయిలో రాములోరి కళ్యాణ ఉత్సవ వేడుకలు భారీ స్థాయిలో జరిగేది తెనాలి పట్టణంలోనేనని ప్రజలందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా పట్టణంలో ప్రసిద్ధి చెందిన మార్కెట్ సెంటర్ లోని శ్రీ సీతారామ దేవస్థానం దొంగ రాముడు గుడి అలాగే బోస్ రోడ్డులోని శ్రీ సీతారామ మందిరం వద్ద వసంత నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తూ, సాయంత్రం వేళల్లో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కి విశేష పూజలను మరియు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా ఆదివారం దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ప్రముఖ సంగీత విద్వాంసురాలు మంజుల ఆలపించిన భక్తి గీతాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ సీతారామ మందిరం అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో రాములవారి వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు విశేష పూజలు



నిర్వహించబడుతున్నాయని ప్రజలు శ్రీ స్వామి వారిని దర్శించుకొని తరించాలని కమిటీ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన చలువ పందేళ్ళలో చిన్నారుల కోసం కొలువుదీరిన బొమ్మల కొలువులు వివిధ రకాల దుకాణాలు తో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

## సమాజసేవే లయన్స్‌క్లబ్‌ల ధ్యేయం

-లయన్స్‌జిల్లా గవర్నర్ చందోలు హరిప్రసాదరావు

పొన్నూరు, మార్చి 22,ప్రభాతవార్త: సమాజాసేవే ధ్యేయంగా లయన్స్‌క్లబ్‌లు పనిచేయాలని లయన్స్ జిల్లా గవర్నర్ చందోలు హరిప్రసాదరావు అన్నారు. జిల్లా గవర్నర్ అధికార పర్యటన



సందర్భంగా లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ అధ్యక్షత వహించారు. సభలో చందోలు హరిప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది పేదలు ఉన్నారని, వారికి బాసటగా లయన్స్‌క్లబ్‌లు నిలవాలన్నారు. స్నేహా-స్నేహం అనే నినాదంతో ఏర్పాటు చేసిన లయన్స్‌క్లబ్‌లు లక్ష్యాన్ని చేరి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మరీ ముఖ్యంగా పొన్నూరు క్లబ్‌లు ఆదర్శభావంతో, సేవా తత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. సమాజానికి సేవ చేయాలనుకునేవారందరికీ లయన్స్‌క్లబ్‌లు చక్కని వేదికగా నిలుస్తాయన్నారు.క్యాబినెట్ సెక్రటరీ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో పొన్నూరు క్లబ్‌లు పోటీ పడుతున్నాయన్నారు. పొన్నూరు క్లబ్‌ల సేవలను మిగతా క్లబ్‌లు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రీజినల్ ఛైర్‌పర్సన్ పరాశరం రంగవల్లి మాట్లాడుతూ తమ హయాంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందికి సహాయసహకారాలు అందించామని, తమకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. రానున్న కాలంలో కూడా లయన్స్‌క్లబ్‌లు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, అందుకు సభ్యులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. సభలో మహిళాక్లబ్ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ, గౌరవ అతిథులు చలువాది శ్రీహరి, కూరపాటి రమేష్, సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, జోన్ ఛైర్మన్ కె.నరసింహాచారి, ఈ సందర్భంగా పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీలకు చాపలను పంపిణీ చేశారు. అన్నపూర్ణ పథకం ద్వారా పలువురు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూరా రామారావు, లక్ష్మణరావు, కోదూరు సంపత్‌కుమార్, మన్నవ అనసూయాదేవి, జి.కృష్ణకుమారి, కొల్లిపర సాంబశివరావు, పబ్బిశెట్టి త్రినాథ్ గుప్తా, పరాశరం శేషుకుమారి,శోభాకలూష, విజయలక్ష్మి, తదితరులున్నారు.

## సెల్ ఫోన్లు చోరీ కేసులో నిందితులు అరెస్టు

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి22,(ప్రభాతవార్త):** చెడు అలవాట్లకు బానిసలైన ఇద్దరు మైనర్ బాలురు పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో గల సోనోవిజన్ ఎలక్ట్రానిక్ షోరూమ్ లో మార్చి 15వ తేదీ ఆదివారం రాత్రి భారీ దొంగతనానికి పాల్పడ్డారు. ఘటనలో చోరీకి పాల్పడ్డ ఇద్దరు మైనర్ నిందితులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు.ఈ సందర్భంగా తెనాలి సబ్ డివిజన్ డిఎస్పి



బి.జనార్ధన రావు ఆదివారం తన కార్యాలయంలో కేసు వివరాలను వెల్లడించారు.పట్టణంలోని చినరావూరు ప్రాంతానికి చెందిన వెంకటేష్(17)అలాగే ముత్యంశెట్టి వారి పాలెంకి చెందిన మణికంఠ(16)అనే బాల నిందితులు ఈ చోరీలకు పాల్పడినట్లు వీరిలో వెంకటేష్‌కి తల్లిదండ్రులు ఇరువురు చని పోయారని బంధువుల వద్ద పెరుగుతున్నాడని,చెడు వ్యసనాలకి బానిసయ్యాడని, ఇతనికి గతంలో నేర చరిత్ర ఉందని తెనాలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసు మరియు ఇతర కేసుల్లో 9 నెలలు జైలు శిక్ష అనుభవించి వచ్చాడని గత మూడు నెలల నుండి చోరీకి పాల్పడిన సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ షోరూం పక్కనే గల ఓ బిర్యాని హోటల్లో పనిచేస్తూ అతని స్నేహితుడైన మణికంఠ సాయంతో సెల్ ఫోన్లు దొంగిలించే ఆలోచనతో మార్చి 15వ తేదీన ఆదివారం రాత్రి షోరూంలోని రెండవ అంతస్తులు గ్లాస్ అద్దాలను పగులగొట్టి సుమారు 12 సెల్ ఫోన్ లను దొంగతనం చేశాడని వాటి విలువ రు.11.8 లక్షల ఉంటుందని ఆయన తెలిపారు.వీరు ఇరువురు చెడు వ్యసనాలకు బానిసై వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వారిని అరెస్ట్ చేసి,వారి నుండి సెల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్ లు, ఐపాడ్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. చెడు అలవాట్లతో డబ్బుకోసం తప్పు దారులు పడుతున్న పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని,డిఎస్పి జనార్ధనరావు తెలిపారు. అలాగే నిందితులను సీసీ కెమెరాల ఆధారంగా పట్టుకోవడం జరిగిందని, కావున ప్రజలందరూ వారి ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఎవరైనా ఊరి ప్రయాణాలకు వెళుతున్న, తీర్థయాత్రలకు వెళుతున్న లేక శుభకార్యాలకు వెళుతున్న, మీ సమీప పోలీస్ స్టేషన్లో తెలియపరిస్తే ఆ ఇళ్లపై దృష్టి పెట్టి తమ సిబ్బంది పర్యవేక్షిస్తారని,అలాగే వృద్ధులు,ఎద్దవారు,ఇళ్ల వద్ద ఉండే మహిళలు ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే,తమకు భద్రత ఉంటుందని ఒకవేళ ఏదేని ప్రమాదం సంభవిస్తే తగు ఆధారాలు దొరకటానికి అవకాశం ఉంటుందని కావున ప్రజలు ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ సెల్ ఫోన్లు చోరీ కేసును చేదించిన టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు నాయక్ అలాగే సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.

## ఘనంగా శాలివాహన మహారాజ్ జయంతి వేడుకలు

**పెదనందిపాడు, మార్చి 22, (ప్రభాతవార్త)** శాలివాహన మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం



పెదనందిపాడు మండల శాలివాహన సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నిజాంపట్నం సుబ్బారావు ఉపాధ్యక్షులు కానుగుల నాగభూషణం ల ఆధ్వర్యంలో శాలివాహన మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శాలివాహన చక్రవర్తి గణ కీర్తి గురించి పకీరరావు. సుబ్బారావులు వివరించారు తొలుత శాలివాహన మహారాజు చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లగిరి పకీరరావు. అప్పారావు .రమేష్ .శ్రీనివాస్. వెంకటేశ్వరరావు. రాంబాబు. శివాజీ. గోపి .నాగేశ్వరరావు. ఏడుకొండలు .బి లక్ష్మణ్ రాజు. వివిబి ఆచారి. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## లివర్ జీర్ణకోశ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**గుంటూరు కల్చరల్,మార్చి 22,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఆరోగ్యసభ నిర్వహించారు.ప్రధానవక్తగా గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు ఆళ్ళ సిద్ధార్థరెడ్డి పాల్గొని ప్రసంగించారు.జీర్ణాశయం ఆరోగ్యంగా లేకుంటే మలబద్ధకం సమస్యకు దారితీస్తుంది.ఇటీవల చాలామంది అవసరం లేకున్నా తెలియక గ్యాస్ట్రబుల్ మాత్రలు వాడుతున్నారు దీంతో శరీరంలో కాల్షియం శాతం తగ్గడం,శరీరంలో యాసిడ్ శాతం తగ్గి వివిధ ఇన్ఫెక్షన్స్ రావడం,మలబద్ధకం,అజీర్ణ సమస్యలు తలెత్తుతాయని కావున వారు డాక్టర్ సలహామేరకు మందులు వాడాలన్నారు.45సంవత్సరాలు పైబడిన వారందరూ 5సంవత్సరాలకు ఒకసారి ఎండోస్కోపి,కొలనోస్కోపి పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఫ్యాటీ లివర్ సమస్యలు నాలుగు దశలు ఉంటాయని మొదటి మూడు దశల్లో ఉన్న సమస్యను తగు వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని,నాల్గవ దశ లివర్ సిరోసిస్ అని ఈ దశలో నయం అవ్వడం కష్టమన్నారు.తగిన మోతాదులో నీరు త్రాగడం,వాకింగ్ చేయడం వ్యాయామం చేయడం,మంచి పోషక విలువలు కలిగిన పీచు పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవడం మంచిదన్నారు.ఆరోగ్యసభలో సంస్థ సభ్యులు లివర్ మరియు జీర్ణకోశ సమస్యలు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ ఆళ్ళ సిద్ధార్థరెడ్డి నివృత్తి చేశారు.రోగులకు విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ సిద్దార్థ రెడ్డి ని ఘనంగా సత్కరించారు.

